క్లుప్తంగా

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం



మరికల్: మండలంలోని పెద్దచింతకుంట నుంచి అగ్నిపత్, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారిని గ్రామప్రేరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు.. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, విండోచైర్మన్ రాజేందర్‌గౌడ్, ప్రేరణ సమితి కన్వీనర్ దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి ఇద్దరు అగ్నిపత్‌కు, ఐదు మంది యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగితా నిరుద్యోగులు కూడా ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, బాలకిష్టారెడ్డి, మల్లేష్, సత్యనారాయణగౌడ్, ఆంజనేయులుగౌడ్, రవీందర్‌రెడ్డి, సంతోష్, తిరుపతయ్య, అశోక్, సంజీవ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలకు తరలిన నాయకులు



ఊట్కూరు: మండల కేంద్రం కృష్ణాలో ఆదివారం పీవైఎల్ జిల్లా మహాసభలకు ఆదివారం కార్యకర్తలు తరలివెళ్లారు. పాతపల్లి, బిజ్వార్, పెద్దపొర్ల గ్రామాల నుంచి యువకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, తిరుమలేష్, గోవర్ధన్, రవి, బాలకిషన్, శ్రీను తరలివెళ్లారు.

యువకులకు క్రీడాకిట్స్ అందజేత



నర్వ: తెలంగాణ ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు క్రీడా కిట్స్‌ను అందిస్తుందని ఎల్లంపల్లి సర్పంచ్ చెన్నయ్య అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అందించిన స్పోర్ట్స్‌కిట్స్‌ను యువకలకు ఆయన అందజేశారు. అనంతరం యువకులు కిట్స్‌లోని టిషర్ట్స్ వేసుకుని క్రీడలకు సంబంధించిన ఆటవస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులకు ఆట వస్తువులు ఎంతో ఉపయోపడుతాయన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, ఏఈఓ వెంకట్రాములుగౌడ్, డీలర్ వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కమిటీ ఎన్నిక



మరికల్: ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడిగా సత్యనారాణశెట్టి, యువజన సంఘం అధ్యక్షుడిగా రమేష్‌శెట్టి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ఆర్యవైశ్యులు చేపట్టిన సేవ కార్యక్రమాలను మునుముందు మరింత విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి ఆర్యవైశ్య సంఘం మండల, యువజన అధ్యక్షుడిగా ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమేష్, సింహచలం, శేషాద్రి, ప్రకాష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలి

మక్తల్: నియోజకవర్గ కేంద్రమైన మక్తల్‌తో పాటు ఆత్మకూర్‌లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రెండు మండలాలను డివిజన్ కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని గతంలో ఉద్యమాలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో కోర్టు ఏర్పాటు చేయాలని వినతి ఇచ్చినా స్పందించలేదన్నారు. మక్తల్, ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్‌లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూర్: ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్-17 బాలికల వాలీబాల్ పోటీల్లో ఆత్మకూర్ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచిందని కోచ్ ఖాదర్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఖాదర్, బాలు, మురళి, దివాకర్, చిన్ననర్సింహ, అఫ్రోజ్, డాక్టర్ సందీప్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

పాడి రైతులకు చేయూత

- ఉపాధి నిధులతో పశువుల పాకలు
- ఎస్టీ, ఎస్సీ, బీసీలకు మొదటి ప్రాధాన్యం
- పశువైద్యాధికారిచే ధ్రువీకరణ పత్రం తప్పనిసరి



మాగనూర్ మండలం గురువలింగంపల్లిలోని ఎన్‌ఆర్‌జీఎస్ పశువుల పాక (ఫైల్)

మాగనూర్: పాడిరైతులు, గొర్రెల పెంపకందారులు, పశుపోషకులకు చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం అవసరమైన కార్యాచరణను రుపొందించింది. ఉపాధిహామీ నిధుల ద్వారా పాడిరైతులకు పశువుల కొట్టాలు, గొర్రెల పెంపకందారులకు షెడ్ల నిర్మాణాలు చేపట్టడంతో పాటు పచ్చిగడ్డి పెంపకం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. అదేవిధంగా పశువులు, మేకలు, గొర్రెలకు తాగు నీటి వసతికోసం తొట్టిల నిర్మాణాలు చేపట్టనుంది. వీటి నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు మొదటి ప్రధాన్యం ఇవ్వనుంది. జాబ్‌కార్డు కలిగిన వారికి మాత్రమే ఈ పథకాన్ని వర్తింపచేయనున్నారు. గొర్రెలు, మేకల పెంపకందారుల్లో ఎక్కువశాతం యాదవ కులానికి చెందిన వారు ఉండటంతో వారికి పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనిట్ విలువ పశువుల కొట్టాల నిర్మాణానికి రూ.57,087 గొర్రెల, మేకల షెడ్ల నిర్మాణానికి టైప్ 1రకం (10 మేకలు లేదా గొర్రెలు) రూ.54,140, టైప్ 2రకం (20 మేకలు, లేదా గొర్రెలు) రూ. 90,490 మంజూరు చేయనున్నారు. అదేవిధంగా నీటి తొట్టిల నిర్మాణాల్లో టైప్ 1 రకానికి రూ. 23,256, టైప్ 2 రకానికి రూ. 19,829 ఇవ్వనున్నారు. కరువు అధిగమించేందుకు అవసరమైన పచ్చిగడ్డికి బహు వార్షిక పశుగ్రాసం పెంపకంకోసం ఎకరాకు రూ. 34,252 వెచ్చించనుంది.

ప్రత్యేక కార్యచరణ..

ఈ పథకం అమలుకు పశుసంవర్ధక శాఖ నివేదిక ప్రకారం.. మండలానికి 193 మంజూరు చేసింది. వీటిలో 03 పాకల కొట్టాలు, 02 గొర్రెల కొట్టాలు ఇప్పటివరకు పూర్తి చేశారు. మిగతావి కూడా త్వరలో మొదలు పెట్టానున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు. ఆసక్తిగల రైతులు ఇంకా ముందుకు వస్తే వారికి కూడా ఈ పథకం కింద నిర్మాణాలను మంజూరు చేయనున్నారు. వీటికోసం రైతులు గ్రామ పంచాయతీ తీర్మానం చేయించుకోవడంతోపాటు, పశువైద్యాధికారి నుంచి పశువులు లేదా గొర్రెలు, మేకలు ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం, వ్యవసాయ భూమి ఉన్నట్లు తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి..



ఉపాధిహామీ పథకంలోచే పట్టే పశువుల కొట్టాలు, గొర్రెల, మేకల షెడ్లు నిర్మాణాలను పాడి రైతులు, పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలి. జాబ్‌కార్డు ఉన్న వారికి, మహిళ సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలి. నూటికి నూరుశాతం సబ్సిడీ వర్తిస్తు ంది. రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

- సత్యప్రకాశ్, ఈజీఎస్ ఏపీవో, మాగనూర్

వాల్మీకి సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారోత్సవం

నారాయణపేట: జిల్లా కేంద్రంలో తెలంగాణ వాల్మీకి బోయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కన్వీనర్ గద్వాల వైండింగ్ రాములు, స్టీరింగ్ కమిటీ సభ్యులైన లొట్టి శ్రీను, కండక్టర్ వెంకట్రాములు, మక్తల్ బోయ రవికుమార్ సారథ్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మాజీ జెడ్పీటీసీ చిన్న జట్రం బోయ తిరుమలయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టడంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. మన జాతి కోసం ప్రతి ఒక్క వాల్మీకి సోదరుని కలుపుకొని ఎస్టీ జాబితాలో కలిపే వరకు కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉందేకోడ్ ఎంపీటీసీ అడ్వకేట్ నీరజ్, లీగల్ అడ్వజర్‌గా బోయ వెంకటరాజులతో పాటు ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా పేట మండలం నుంచి తిమ్మప్ప, డీలర్ బాలరాజు, ఊట్కూర్ మండల నుంచి రాములు, చంద్రప్ప, మక్తల్ మండల నుంచి శివనారాయణ, తిరుపతయ్య, వెంకటేష్, మాగనూర్ మండలం నుంచి శంకర్, ఆంజనేయులు, కృష్ణా మండల నుంచి శివశంకర్‌నాయక్, ప్రతాప్, నర్వ మండలం నుంచి సుధీర్, ఉమాపతి, దామరగిద్ద మండలం నుంచి శివకుమార్, రాజు, మరికల్ మండలం నుంచి కన్మనూర్ నర్సింహ, ఇసుకబట్టి నర్సింహ, చిత్తనూర్ కొండన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అధ్యక్షుడు బోయ లక్ష్మణ్, బోయ రమేష్, బొంబాయి హన్మంతు, బోయ శరణప్ప, సైకిల్ రాములు, చిన్నపొర్ల శ్రీనివాస్, యాదయ్య, చంద్రశేఖర్, మహేష్, గోపి, నందుజట్రం ఆనంద్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న తిప్పన్న

దామరగిద్ద: బీఆర్‌ఎస్‌తోనే మన ప్రాంత అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీపీ నర్సప్ప, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, తిప్పన్న, పీఏసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప అన్నారు. ఆదివారం మండలంలోని కంసాన్‌పల్లి, బాపన్‌పల్లి, లోకుర్తి, గ్రామాల్లో పార్టీ చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంతోపాటు మండలం ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని ఆశ్వీరదించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సత్యమ్మ తిప్పన్న, గురునాథ్‌గౌడ్, లోకుర్తి బసంత్‌రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మి, చంద్రశేఖర్, కిష్టప్ప, కొండప్ప, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారంతపు సంతతో ప్రయోజనం

నర్వ: పెద్ద గ్రామాల్లో వారంతపు సంతలతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఎస్ఐ కురుమయ్య అన్నారు. ఆదివారం పెద్దకడ్మూర్‌లో వారంతపు సంత ప్రారంభానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై సంతను ప్రారంభించి మాట్లాడారు.. మాట్లాడుతూ.. చుట్టు పక్కల గ్రామాలైన ఎల్లంపల్లి, కొత్తపల్లి, బెక్కర్‌పల్లి, కొండదొడ్డి, చింతరెడ్డిపల్లి, మిట్టనందిమల్ల గ్రామాలకు ఈ వారంతపు సంతతో ఎంతో ప్రయోజనం కలుగుతుందని, వ్యాపారస్తులు ధరలను ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం కూరగాయాల వ్యాపారుల వద్ద కూరగాయాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు.



వారంతపు సంతను ప్రారంభిస్తున్న ఎస్ఐ

కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ లక్ష్మన్న, ఉప సర్పంచ్ గోవిందు, గ్రామ పెద్దలు జగన్‌మోహన్ రెడ్డి, రామన్‌గౌడ్, డీలర్, వెంకటయ్య, రాయన్న, వెంకటేష్‌శెట్టి, రాజుగౌడ్, పాష పాల్గొన్నారు.

నేడు చలో హైదరాబాద్



మహాధర్నా వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

ధన్వాడ: వికలాంగులకు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం, పెన్షన్ రూ.10 వేలకు పెంచాలని కోరుతూ ఈ నెల 9న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, కార్యదర్శి పెంటయ్య కోరారు. ఆదివారం మండలంలోని సంఘం ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వికలాంగుల డిక్లరేషన్ ప్రకటించామని, ఈ అంశాలను రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, కార్యదర్శి పెంటయ్య, ఇస్మాయిల్, మహబూబ్‌ఖాన్, శ్రీహరి, తిమ్మయ్య, మునీర్, బీమా పాల్గొన్నారు.

వైభవంగా శౌర్య జాగరణయాత్ర



రథయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

మక్తల్: దేశం కోసం, ధర్మం కోసం, నేటి యువతను జాగృతం చేసేందుకు భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్య జాగరణ రథయాత్రను వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఆదివారం ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రథయాత్రను ప్రారంభించారు. ఈ నెల 14 వరకు యాత్రలు ప్రతి గ్రామంలో కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, భీమేష్, రాములు, శ్రీనివాసులు, రాహుల్, నవీన్, నాగరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ముదిరాజ్‌లు

నారాయణపేట: హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహిస్తున్న ముదిరాజ్ మహాసభకు జిల్లా కేంద్రం నుంచి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ఆధ్వర్యంలో 25 వాహనాల్లో తరలివెళ్లారు. జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు జెండాను ఊపి ప్రారంభించి మాట్లాడారు. ముదిరాజ్‌లు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాన పార్టీల్లో ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యే సీట్లతోపాటు ఒక ఎంపీ సీటు ముదిరాజ్‌లకు కేటాయించాలని, సముచిత న్యాయం కల్పించకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసి గుణపాఠం చెబుతామన్నారు. తరలివెళ్లిన వారిలో గురు మేస్త్రీ గోవింద్ గెరి లక్ష్మీకాంత్, మాజీ ఎంపీటీసీ శంకర్, ఆకుల వెంకటప్ప, భీమప్ప, గడ్డం నర్సింహ, సాయిలు, అంజి, లక్ష్మీనారాయణ, బొర్ర నర్సింహ ఉన్నారు.

మాగనూర్: చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తుండగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి ముదిరాజ్‌లు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల ముదిరాజ్ నాయకులు తరలివెళ్లారు.

మక్తల్: హైదరాబాద్‌లో నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు ఆదివారం మక్తల్ నియోజకవర్గ నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మక్తల్, నర్వ, కృష్ణా తదితర గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో బహిరంగసభకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఊట్కూర్ భాస్కర్, బొంబాయి విజయ్, ఋషికుమయార్, శేఖర్, వాకిటి శ్యాం, శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్, కారంపూడి శ్రీనివాస్, నవీన్ ఉన్నారు.



పేటనుంచి సభకు తరలివెళ్లిన ముదిరాజ్‌లు

మరికల్: హైదరాబాద్‌లో నిర్వహించే సభకు ముదిరాజ్‌లు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మత్స్యకార్మిక సంఘం మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమకు 10 అసెంబ్లీ, 3ఎంపీ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రామకృష్ణ, కొవడన్న, శేఖర్, కుర్మన్న, ఆంజనేయులు, మొగులయ్య పాల్గొన్నారు.



మాగనూర్‌నుంచి

ఊట్కూరు: హైదరాబాద్‌లో నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు మండలం నుంచి ముదిరాజ్‌లు భారీసంఖ్యలో తరలివెళ్లారు. ఊట్కూరు, పులిమామిడి, మల్లెపల్లి, నిడుగుర్తి, తిప్రాస్‌పల్లి తదితర గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో బహిరంగ సభకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు శివరామరాజు, వెంకటరాములు, భరత్, వెంకటస్వామి, నాగేష్, దొబ్బలి హన్మంతు, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

దామరగిద్ద: మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు హైదరాబాద్ నిర్వహించే సభకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సర్పంచ్‌లు రాములు, సుభాష్, వీరప్ప చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బాలప్ప, సుభాష్, మొగులప్ప ఉన్నారు.

కులవృత్తిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహం



నారాయణపేట మండలం కొల్లంపల్లిలో..



కోస్గి చెరువులో చేపపిల్లలు వదులుతున్న ప్రజాప్రతినిధులు

కోస్గి: కులవృత్తులను ప్రోత్సహించి రాయితీలు కల్పించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కులవృత్తులకు చేయుతనిస్తుందని జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ మధకర్‌రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం గుండుమాల్ మండల పరిధిలోని పెద్దచెరువు, కేతిసేని చెరువుల్లో ప్రభుత్వం ఉచితంగా అందించిన చేపపిల్లలను విడుదల చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చేపపిల్లల పెంపకంతో గ్రామాల్లోనే కులవృత్తిదారులకు ఉపాధి లభిస్తుందన్నారు. గ్రామాల్లో చెరువుల వారిగా సంఘాలు ఏర్పాటుచేసుకొని చేపల విక్రయాలతో ఆర్థికాభివృద్ధి సాధి స్తున్నారన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, రవీందర్‌రెడ్డి, మత్స్య సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, వెంకట్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లి గ్రామ శివారులో గొనిచెరువులో ఆదివారం సర్పంచ్ సాయిరెడ్డి చేతుల మీదుగా రెండు లక్షల చేపలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులలో చేపల పెంపకంతో మత్స్య సంపద పెరుగుతుందని, ముదిరాజ్‌లకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పథకాలను అందించిందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగులకు మధ్యంతర భృతిని పెంచాలి



మాట్లాడుతున్న మనోహర్‌ప్రసాద్‌గౌడ్

నారాయణపేట: పెన్షన్ ఉద్యోగుల మధ్యంతర భృతిని 5నుంచి 15 శాతానికి పెంచాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిటిజన్స్ క్లబ్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు.. ఈహెచ్‌ఎస్ కార్డును మంజూరుచేసి క్యాష్‌లేస్ వైద్యం అందించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రఘునాథ్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. సంతోష్‌కుమార్, టి.సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శి జయతీర్థ, బాల్‌రాజ్ , ఎంఎస్ కుమార్, సూర్యప్రకాష్, భాస్కర్, బుచ్చిరెడ్డి, ఆనంతమ్మ, చందూలాల్, శంకర్, కనకప్ప పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతో యువత భవిష్యత్ నిర్వీర్యం

కృష్ణా: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా యువకుల భవిష్యత్ నిర్వీర్యమవుతుందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి. రాము ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో పీవైఎల్ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాలకులు యువకులకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, ఈ ప్రభుత్వాల నిరంకుశంగా, వారి స్వప్రయోజనాలకోసం యువతను పెడతోవ పట్టేవిధంగా కులమతాలను పెంచి పోషించే విధానాలను అవలంభిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు కాశీనాథ్, సలీం, కిరణ్, భగవంతు, శారధ, ఏజీ బుట్టో, భాస్కర్, అజయ్, ఆనంద్, ఆంజప్ప, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బి. రాము

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఆందోళన చేస్తున్న కార్మికులు

మరికల్: న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆదివారం సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ.. గత 15రోజుల నుంచి సమ్మెచేస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం పద్ధతి కాదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి, తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళన విరమించమన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్నభోజన కార్మికులు పాల్గొన్నారు.

ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్: పట్టణంలోని ఆశాకార్యకర్తలు నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా ఆదివారం ఆశాకార్యకర్తలు వంటావార్పుచేసి, నిరసన చేపట్టారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వారి సమ్మె డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద్ రాజు, ఇందిర, అనిత, యశోధ, శాంతమ్మ, గోవిందమ్మ, పార్వతమ్మ, అమీనా, అనురాధ, నర్సమ్మ, వెంకటమ్మ, స్వాతి, లక్ష్మి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో భోజనాలు చేస్తున్న ఆశాకార్యకర్తలు

‘గృహలక్ష్మి’లో అర్హులకు అన్యాయం

ఆత్మకూర్: గృహలక్ష్మి పథకంలో అర్హులకు అన్యాయం చేస్తున్నారని రేచింతల గ్రామస్తులు ఆరోపించారు. ఆదివారం రేచింతలలో బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయాలని ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెడితే, ఇళ్లు ఉన్నోళ్లకే మంజూరు చేశారని ధ్వజమెత్తారు. ఎంతో మంది పేదలకు పక్కా గృహాలు లేక గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారికి గృహలక్ష్మి పథకం మంజూరు చేయకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. కేవలం అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలను వర్తింపజేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మన్యం, బాలయ్య, ఆంజనేయులు, మహేష్, రాములు, భాస్కర్, తిరుపతయ్య, యాదయ్య, శేఖర్, కృష్ణయ్య, రాంచంద్రయ్య, రమేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

అమరచింత: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎస్.రమేష్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.